శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఎమ్మెల్యేను కలిసిన మెరైన్ సిఐ ఫిరోజ్



**కావలి, జులై 9 ప్రభాతవార్త :** అల్లూరు మండలం ఇసుకపల్లి మెరైన్ సిఐ నూతన బాధ్యతలు చేపట్టి గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. సిఐ గతంలో స్థానిక ఒకటవ పట్టణ సిఐగా పనిచేస్తూ అక్కడ నుంచి విఆర్‌కు బదిలీ అయ్యారు. అనంతరం విఆర్‌నుంచి ఇసుకపల్లి మెరైన్ సిఐగా బాధ్యతలు చేపట్టారు.

## నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విజిలెన్స్ విచారణ



**వింజమూరు, జూలై 9, ప్రభాతవార్త:** వింజమూరు మాజీ సర్పంచ్ హయాంలో నిధుల దుర్వినియోగం ఆరోపణపై గురువారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పల్లం వేణుగోపాలరావు విచారణ చేపట్టారు. పంచాయతీ పరిధిలోని నేరేడుపల్లిలో నిర్మించిన వాటర్ ప్లాంట్ భవనాన్ని పరిశీలించి స్థానికులను విచారించి ఫోటోలు తీసుకున్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో పలు దస్త్రా వేజులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేస్తున్నామన్నారు. విచారణ అనంతరం పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత కాళ్లపై నిలబడే చిరువ్యాపారులకు వీపీఆర్ ఆర్థిక చేయూత

- ఐదు మండలాల లబ్ధిదారులకు ఉచితంగా తోపుడు బండ్ల పంపిణీ
- రెండో విడతలో 41 మందికి అందజేత
- చిరువ్యాపారులు ఆర్థికంగా ఎదగాలనేదే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంకల్పం
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, జులై 9 ప్రభాతవార్త :** స్వశక్తితో జీవనం సాగించే ఒంటరి మహిళలు, వృద్ధ చిరువ్యాపారుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా వీపీ ఆర్ ఫౌండేషన్ ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం నెల్లూరు లోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు నియోజ కవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడి చిరువ్యాపారాలు చేసుకుంటున్న ఒంటరి మహిళలు, వృద్ధులు ఉపాధి కోసం అద్దెకు తోపుడు బండ్లు తీసుకోవాల్సి న పరిస్థితి ఉందన్నారు. వచ్చే స్వల్ప ఆదాయంలో కొంత భాగాన్ని బండి అద్దెకు చెల్లించాల్సి రావడం వల్ల వారి జీవనం మరింత భారంగా మారుతోందని పేర్కొన్నారు. సొంతంగా బండ్లు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేని వారికి సొంత తోపుడు బండ్లు అందిస్తే వారి ఉపాధికి తోడ్పాటు అందుతుందనే ఆలోచనతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఇప్పటికే తొలి విడతలో కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశామని, రెండో విడతలో మరో 41 మందికి అందజేస్తున్నామని ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ప్రతి తోపుడు బండి తయారీకి సుమారు రెండు నెలల సమయం పడుతుందని, బండి కావాలని విజ్ఞప్తి చేసిన వారి ఆర్థిక పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిజంగా అవసరమైన వారిని ఎంపిక చేసి వీపీఆర్ ఫౌండేషన్ తరఫున అందజేస్తున్నామని చెప్పారు. లబ్ధిదారులంతా ఈ తోపుడు బండ్లను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, వారి కుటుంబాలు సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.

## క్షేత్రస్థాయిలో వీబీజీ-రాంజీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- వీబీజీ-రాంజీ పథకంపై అధికారులకు అవగాహన కల్పించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతినిధులు



**నెల్లూరు, జూలై 9, ప్రభాతవార్త – కలెక్టరేట్**
కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వీబీజీ-రాంజీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) పథకంపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు, టెక్నికల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ వీబీజీ-రాంజీ పథకాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, గ్రామీణ ప్రజలకు పథకం ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ డైరెక్టర్ ఎం. రాజేశ్వరి పాల్గొని వీబీజీ-రాంజీ పథకంలోని ముఖ్యాంశాలు, ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మార్పులపై సిబ్బందికి వివరించారు. పథకం అమలుకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, సిబ్బంది అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో తొలుత డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సి.ఎస్. శ్రీనివాస్ ప్రసాద్ జిల్లాలో వీబీజీ-రాంజీ పథకం అమలు తీరును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా, సెక్షన్ ఆఫీసర్ ఆషా వహానే, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే





**కావలి, జులై 9 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డులో స్వర్గీయ కలికి యానాదిరెడ్డి విగ్రహం వద్ద నుండి ముసునూరు హైవే వరకు రూ.35కోట్లతో ఆరులైన్ల రహదారి విస్తరణ పనులకు గురువారం శంకుస్థాపన చేయడ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడం మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. మద్దూరుపాడు నుండి ముసునూరు వరకు రోడ్డు స్ట్రైట్‌గా ఉంటుందన్నారు. ఈ రోడ్డుకు నిధులు కేటాయించిన రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డికి ధన్యావాదాలు తెలిపారు. బిపిసిఎల్ పరిశ్రమ, దామవరం ఎయిర్‌పోర్టు లక్షకోట్ల రుపాయలతో కంపెనీలు రానున్నట్లు తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కావలి ప్రాంతానికి వచ్చి బిపిసిఎల్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటి ఎన్నికలు ఉన్నందున 15వ ఫైనాన్స్ నిధులు రావడంలేదని ఇప్పటి వరకు రూ.70కోట్లు నిధులను మున్సి పాలి టికి నష్టపోవడం జరిగిందన్నారు. ఆ నిధులే వచ్చి ఉంటే మున్సిపాలిటి మరింత అభివృద్ధి చెంది ఉండేదన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి చొరవతో కావలి మరింత అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణరావు పట్టణానికి నిధులు కూడా కేటాయించ డం జరిగిందన్నారు. ఆ నిధులతో ఎం తో అభివృద్ధి చేయ డం జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ ఎలిషా బాబు, కమిషనర్ అబ్దుల్ రషీద్, ఆర్ అండ్‌బి ఈఈ వేణుగోపాల్, కాంట్రాక్టర్ పంకజ్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, జనసేనపట్టణ అధ్యక్షులుసాయివిఠల్, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు దావులూరి దేవ కుమార్, కూ టమిపార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్
- నెల్లూరు 42వ డివిజన్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్
- రోడ్డు వెడల్పు సమస్యను మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తాం
- మున్సిపల్ అధికారులతో కలిసి డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పర్యటన



**నెల్లూరు, జూలై 9, ప్రభాతవార్త – వైద్యం** అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధికారులకు సూచించారు. నెల్లూరు నగరంలోని 42వ డివిజన్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42, 43, 48 డివిజన్లకు ప్రధాన రహదారి అయిన ఈ ప్రాంతంలో డ్రైన్ నిర్మాణ పనుల వద్ద చిన్నపాటి సమస్యలు ఉన్నాయని, జంక్షన్ వద్ద రోడ్డు కుంచించుకుపోవడంతో దానిని వెడల్పు చేయాల్సి న అవసరం ఉందని స్థానిక కార్పొరేటర్, నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. ఏ పేదవాడికీ ఇబ్బంది కలగకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అభివృద్ధి పనులు వేగంగా జరగాలన్నదే మంత్రి నారాయణ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతంలోని సమస్యలన్నింటినీ త్వరలోనే మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఎక్కడా చిన్న ఆటంకం కూడా లేకుండా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరిముల్లా, టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మెయినుద్దీన్, కాలేషా, హాజీ, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

### గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన
## స్టాల్స్ సందర్శించిన ఎం రాజేశ్వరి



**నెల్లూరు, జూలై 9, ప్రభాతవార్త – కలెక్టరేట్** జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని తిక్కన ప్రాంగ ణంలో భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్ ఎం రాజేశ్వరి, వారి బృందం ఎన్ఆర్ఎల్ఎం కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శనలో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి ప్రశంచారు. ప్రదర్శించిన ఉత్పత్తులు ఉదయగిరి ఉడెన్ కట్లరీ, చెక్కనగిషీలు, వాటి ప్యాకింగ్ అద్భుతంగా, ఉన్నాయని ప్రశంచించారు. అరటినార ఉత్పత్తులు ఇందుకూరుపేట, ఆత్మకూరులో చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమంలో భాగంగా అరటినారతో రాష్ట్రంలోనే వినూత్నంగా బొమ్మలు, బుట్టలు, వాల్ హ్యాంగింగ్స్ మంచి నైపుణ్యంతో అందంగా తయారు చేశారని కొనియాడారు. పశువుల దాణా చేజర్ల రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య ద్వారా నాణ్యమైన పశువుల దాణాను పరిశీలించారు. ఫామ్ రోసా ఆయిల్ రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన గిరిజన మహిళలు తయారు చేసిన ఫామ్ రోసా ఆయిల్ చర్మ సౌందర్యానికి సంబంధిం చిన ఉత్పత్తులలో, సుగంధ ద్రవ్యాలలో, మెడిసిన్‌లో, అగర్ బత్తుల తయారీలో వీటిని ఉపయోగిస్తారు. చిరుధాన్యాల ఉత్పత్తులు పలు రకాలు చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలుతో తయారు చేసిన ఉత్పత్తులను మనుబోలు మండలం స్వయం సహాయక సంఘం మహిళలు ప్రదర్శించారు. ఉదయగిరి బీడ్ హోమ్ డెకరేటివ్స్ రంగురంగుల పూసలు, దారాలు, అలంకరణ సామాగ్రితో అత్యున్నత నైపుణ్యంతో తయారు చేసిన వాటిని ఉదయగిరి స్వయం సహాయక సంఘం మహిళలు స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి. నాగరాజకుమారి, వివిధ రకాల మహిళా వ్యాపారవేత్తలు, డిఆర్‌డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది నాణ్యమైన విద్య..

### మెరుగైన పాఠశాలలే



**కోవూరు, జూలై 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య , అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో సీఎస్ఆర్ వీపీఆర్ ఫౌండేషన్ సహకారంతో 4 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను నిశితంగా పరిశీలించారు. దాదాపు 30 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలకు మంచి రంగులు వేసి కొత్త రూపు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించే పనులను అందుబాటులోకి తెచ్చేలా చొరవ తీసుకుంటామన్నారు. ఇప్పటికే దామరమడుగు నార్తు రాజుపాలెం ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తయ్యాయన్నారు. ప్రస్తుతం లేగుంటపాడులో కొనసాగుతున్నాయని, పడుగు పా డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా పనులు ప్రారంభించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ప్రతి విద్యార్థి మెరుగైన వాతావరణంలో చదువుకునేలా ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కోవూరు నియోజకవర్గంలోనే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా ఆ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చేలా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా నిరంతరం సహకరిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సీఎస్ఆర్ నిధులు అందిస్తున్న దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల విద్యార్థులతో పలువ విషయాలను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

కోదండరాముని కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి 4 పేజీలో

పేడూరులో అభివృద్ధికి మరో అడుగు 2 పేజీలో

కావలి గిరిజన మహిళకు అండగా వైఎస్ఆర్‌సిపి.... బాధితురాలిని పరామర్శించిన కాకాణి పూజిత 3 పేజీలో

## సర్ ప్రక్రియ చూస్తుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోంది

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుమానం



**నెల్లూరు, జూలై 9, ప్రభాతవార్త – వైద్యం:** సర్ ప్రక్రియలో అధికారులు తీరు చూస్తుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గురువారం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శాసన మండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏపిలో సర్ ప్రక్రియ పారదర్శకంగా జరగడం లేదని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి అనేక మార్లు పిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రి నారాయణ బిఎల్ఓ లతో సమావేశం పై ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్ట కరం అని అన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో వైఎస్ ఆర్ సీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించడమే ఏకైక లక్ష్యంగా సర్ ప్రక్రియ సాగుతుందన్నారు. చంద్రబాబు ప్రజా సంగ్రామంలో భయపడి ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మిగతా 2 పేజీలో

## ఎస్ఐఆర్‌పై కమిషనర్ సమీక్ష



**నెల్లూరు కార్పోరేషన్, జూలై 9 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ స్థానిక సిఆర్‌పి డొంక ప్రాంతం సచివాలయం పరిధిలకి చెందిన సూపర్‌వైజర్ మాలకొండయ్య, బూత్‌లెవల్ అధికారులతో గురువారం సర్‌పై సమీక్షించారు. సచివాలయం పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లలో ఎస్ఐఆర్ నమోదుశాతం పరిశీలించి సంబంధిత బిఎల్ఓలతో మట్లాడి ఓటరు నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న స్తానిక సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సమగ్ర ఓటరు జాబితాలో స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై వారికి అవగాహన కల్పించారు.

## దళితవాడకు వెళ్లే రహదారిని ఆక్రమించిన భూస్వాములు

ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు



**సైదాపురం, జులై 9, ప్రభాతవార్త** ఓ గ్రామంలో దళిత వాడకు వెళ్లే రహదారిని ఆ ప్రాంతంలో ఉండే కొంత మంది భూస్వాములు ఆక్రమించుకుని ఇదేమిటని ప్రశ్నించగా దళితులనే బెదిరిస్తున్న సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని చీకవోలు గ్రామంలో ఉన్న దళిత వాడ ప్రజలు రహదారి విషయమై గురువారం నిరసన తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీకవోలు గ్రామంలోని సుమారు 150కుటుంబాలు అరుంధతీయ వాడ, 50కుటుంబాలు హరిజన వాడ ప్రజలు నివసిస్తున్నారని, అయితే దళితవాడల్లోకి వెళ్లే రహదారిని నాయకులము అని చెప్పుకునే చీకవోలు గ్రామంలో ఉన్న కొంత మంది అగ్రవర్ణాలకు చెందిన వారు వారికి ప్రభుత్వం కేటాయించిన సర్వే నంబర్లు కాకుండా మా రహదారిని కూడా ఆక్రమించుకున్నారని వారు తెలిపారు. దీంతో వాహనాలు కూడా రాని పరిస్థితి నెలకొందని వారు అన్నారు. ఈ విషయమై మండల ఉన్నతాధికారులకు ఎన్నో సార్లు విన్నవించుకున్నా కనీసం స్పందన రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారికి చుట్టు పక్కల పొలాలు, నిమ్మ చెట్లు వేసుకుని కొంత మంది ఆక్రమించుకోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. అదేవిధంగా మా దళిత వాడకు నిర్మించిన సిమెంటు రోడ్డుకు సంబంధించి ఇరువైపులా భరమ్స్ వేయకపోవడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని, సరైన సమయంలో కరెంటు లేక రాత్రి పూట ఈ రహదారిపై వెళ్లాలంటే విష పురుగులతో భయాందోళనకు గురవుతున్నామని వారు అన్నారు. మా గ్రామానికి వెళ్లే రహదారిని అగ్ర వర్ణాలకు చెందిన వారు ఆక్రమించుకోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని, మా దళిత వాడకు కేటాయించిన మా రహదారిని ఎవరు ఆక్రమించుకోకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు ఆక్రమించుకున్న అగ్రవర్ణాల వారిని ప్రశ్నించగా మాపైనే దౌర్జన్యం చేసే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రహదారి ఆక్రమణను తొలగించి దళితవాడ ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నేడు జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు



**నెల్లూరు, జూలై 9, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** జిల్లా పరిషత్‌కు చెందిన ఏడు స్థాయి సంఘాల సమావేశాలు ఈ నెల 10 నిర్వహించనున్నట్టు ఇన్చార్జి సీఈవో వసుమతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రణాళిక, ఆర్థిక విషయాల పనుల విషయాలు, గ్రామీణాభివృద్ధి విషయాలు, వ్యవ సాయ విషయాలు, విద్య, వైద్య ఆరోగ్య విషయాలు, స్త్రీ శిశు సంక్షేమ విషయాలు, సాంఘిక సంక్షేమ విషయాల స్థాయి సంఘాల సమావేశాలు జరుగుతాయన్నారు. సమావేశాలకు ఆయా స్థాయి సంఘాల చైర్మన్లు సభ్యులైన జ డ్పీటీసీలు హాజరు కావాలన్నారు. అదేవిధంగా ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధిచిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఇన్చార్జి సీఈవో ఆ ప్రకటనలో సూచించారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ యొక్క సమస్యల పరిష్కారం కొరకు కలెక్టర్ వినతి

**– ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ, ఆధ్వర్యంలో వినతి పత్రం**



**నెల్లూరు, జూలై 9, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** గురు వారం నెల్లూరు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ వారి దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరణ నిమిత్తం కలెక్టర్‌కి జిల్లా జేఏసీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, సెక్రెటరీ జనరల్ కెఎస్ఎస్ ప్రసాద్ పిలుపు మేరకు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ యొక్క సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందించారు. జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ బండారుపల్లి. వెంకటేశ్వర్లు సెక్రటరీ జనరల్ అల్లంపాటి. సురేంద్ర రెడ్డి నాయకత్వంలో సభ్య సంఘాల నాయకులు అందరు కలెక్టర్ హిమాన్షు శుక్ల ని కలిసి దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా గత 3 సంవత్సరాలుగా పెండింగులో ఉన్న వేతన సవరణ, సరెండర్ లీవుల చెల్లింపు, 4 కరవు భత్యాల విడుదల, ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయింపు, సీపీఎస్ రద్దు, తదితర 10 అంశాలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జేఏసీ నాయకులు మురళీ మోహన్ రెడ్డి ఆర్‌టిసి ఎన్ఎంయు, పి. కిరణ్ కుమార్ (ట్రెజరీ శాఖ), ఎన్ దశరథ రామయ్య, ఏపిటిఎఫ్, లక్కాకుల పెంచలయ్య పంచాయతీ రాజ్, జి. రామకృష్ణ జేఏసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. ఆంజనేయ వర్మ, వీయంవి ప్రసాద రెడ్డి, కె. రాజేంద్ర ప్రసాద్ (విద్యా శాఖ) డి.సురేష్ బాబు, జెకే. నాయుడు, పి. సతీష్ బాబు, కె. హాజరత్ రెడ్డి (డాక్టర్స్ అసోసియేషన్), నెల్లూరు సిటీ జేఏసీ సభ్యులు పి. మధు నెల్లూరు సిటీ జేఏసీ ట్రెజరర్, ఎస్‌కె శంషుద్దీన్, బి. శ్రీనివాసులు, అన్నపూర్ణ, కె. పెంచలయ్య సుబ్బారెడ్డి, బాలకృష్ణా రెడ్డి, ఎల్. నవోదయ మహిళా ఛైర్పర్సన్, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నుడాను అభివృద్ధి వైపు నడిపిస్తున్నా : నుడా ఛైర్మెన్



**నెల్లూరు కార్పోరేషన్, జులై 9 ప్రభాతవార్త :** నుడా జీరోలో ఉన్నప్పుడు బాధ్యతలు చేపట్టా ప్రసుత్తం రాష్ట్రానికి నుడా రోల్ మోడల్ నిలిచిందని నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నుడా కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ గతంలో అన్నమయ్య జర్కిల్‌లో ఉంటే తారకరామ పార్క్ బాలాజినగర్‌లో ఎస్‌పి బాలసుబ్రమణ్యం పార్కు, ఎన్‌టిఆర్ నెక్లెస్ రోడ్డును మంత్రి నారాయణ సహకారంతో అభివృద్ధి చేశామని తెలిపారు. అన్యాక్రాంతం కాకుండా ఎన్నో పార్కు స్థలాలను కాపాడాం. ఎన్‌టిఆర్ నెక్లెస్‌రోడ్డు అభివృద్ధికి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి సహకారంతో తోడ్పాటు అందించారని తెలిపారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి, శ్రీదర్‌రెడ్డిలతో కలసి హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డు తరహాలో డెవలప్ చేయనున్నట్లు వివరించారు. వైసిపి ప్రభుత్వం నుడాను నిర్వర్యం చేసింది. రెండోసారి నుడా ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో కార్యాలయంలో పైసా నిదులు లేవని నుడా ఛైర్మెన్ చెప్పారు. జమ్ములపాలెంలో ఉండే లేవుట్‌కి సంబంధించి రూ.26కోట్లు బిల్లులు తీసుకొని పనులు చేయలేదని ఆరోపించారు. 700ప్లాట్స్ కొనుగోలు చేసినా, మౌలిక వసతులు గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శిం చారు. దాదాపు 19కోట్లతో జమ్ములపాలెం లేవుట్‌ను అభివృద్ధి చేస్తున్నామని, జమ్ములపాలెం లేవుట్ సమీపం లో ఉండే 21 ఎకారల ప్రైవేటు భూమిని కూడా తీసుకునేందుకు స్తానిక ప్రజా ప్రతినిధులతో కలిపి కమిటీ వేస్తున్నామని తెలిపారు. లేవుట్‌లు అభివృద్ధి చేస్తే నుడాకు దాయం వస్తుంది. అభివృద్ధి చేయాలని ఉన్నప్పటికి నుడాలో నిదులు లేవు. మంత్రుల, ఎమ్మెల్యేల సపోర్టుతో స్థానికంగా ఉండే భూములు సేకరించి లేవుట్లు వేస్తున్నామని పేర్కొన్నారు. పార్కులకు రాజకీయ వేతల పేర్లు పెడుతున్నామని తెలిపారు. ఆనం వివేకానందరెడ్డి, ముంగుమూరు పార్కులు పూర్తికావొస్తున్నాయని తెలిపారు. ఆర్తిక ఇబ్బందులు ఉన్నప్పటికి మంత్రులు, ఎమ్మెల్యేలు సహకారంతలో నుడాను పూర్తి స్తాయిలో అభివృద్ది చేస్తామన్నారు.

## కొడవలూరులో ఎస్ఐఆర్ డిజిటైజేషన్ 68.39 శాతం

**గడువులోపు పూర్తి చేసేందుకు వేగంగా పనులు : తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి**



**కొడవలూరు, జులై 9 ప్రభాతవార్త :** మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డిజిటైజేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి తెలిపారు. మండలంలోని మొత్తం 41,244 మంది ఓటర్లకు గాను 40,862 ఫారాలు పూర్తికాగా, ఇప్పటివరకు 28,209 ఫారాలను డిజిటైజ్ చేయడంతో 68.39 శాతం పురోగతి నమోదైందన్నారు. మిగిలిన ఫారాల డిజిటైజేషన్‌ను కూడా గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. మండలంలోని క్లస్టర్ల వారీగా పరిశీలిస్తే ఎస్ఏ పరిధిలో 75.53 శాతం డిజిటైజేషన్‌తో తొలి స్థానంలో ఉండగా, ఎస్ఏ–ఎంపీడీవో కార్యాలయ పరిధిలో 73.74 శాతం, జేఏసీఏ పరిధిలో 67.49 శాతం, ఏఓ–ఎంపీడీవో కార్యాలయ పరిధిలో 63.19 శాతం డిజిటైజేషన్ పూర్తైంది. ప్రతి క్లస్టర్‌లో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ, పనులను మరింత వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

## కార్పోరేషన్‌లో కారుణ్య నియామకాలు



**నెల్లూరు కార్పోరేషన్, జులై 9 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విదులు నిర్వహిస్తూ మరణించిన షేక్ ఖాదర్‌మస్తాన్, పబ్లిక్‌హెల్త్ వర్కర్‌గా విదులను నిర్వహిస్తూ మరణించిన శేషం చిన్నయ్యల కుటుంబాలకు ఆర్తిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా వారి వారసులు షేక్ కలీమ్‌కు ఆయిలర్‌గా, శేషం రమేష్‌కు పబ్లిక్‌హెల్త్ వర్కర్‌గా విదులను కేటాయిస్తూ కమిషనర్‌వై.ఓ.నందన్ ఉత్తర్వులను జారీ చేశారు. కమిషనర్ చాంబర్‌లో కారుణ్య నియామకపు పత్రాలను కమిషనర్ నుంచి అందుకొన్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదరిస్తూ బాధ్యతాయుతంగా పనులు చేయాలని వారికి కమిషనర్ సూచించారు. ఈకార్యక్రమంలో నగరపాలక సస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ.రహంతుజానీ, ఆరోగ్యశాఖాధికారి దినేష్‌లు పాల్గొన్నారు.

## ఈనెల 15న బుచ్చి మున్సిఫల్ భవనం ప్రారంభం




**బుచ్చి జులై 9 ప్రభాతవార్త:** బుచ్చి రెడ్డిపాళెం మున్సిపాల్టీలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనం కార్యాలయం ఈనెల 15 వ తేదిన ప్రారంభం కానున్న నేపద్యంలో మున్సిపల్ భవనాన్ని,నిర్మాణ పనుల ను తెలుగుదేశం పార్టీ కోడూరు కమ లాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ దంపతులు, మున్సిపల్ కమీషనర్ ఇనమల చినబాబు, వైస్ చైర్మెన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్ శేషయ్య, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది,మైనార్టీనాయకులు సుభాన్ పాల్గోన్నారు.

## సంయుక్త సేవాసంస్థ సహకారంతో తోపుడుబండి వితరణ



**కావలి, జులై 9 ప్రభాతవార్త:** స్తానిక వెంగళరావు నగర్‌లో నివాసం ఉన్న ఆటోడ్రైవర్ సుబ్రమణ్యంకి ఇటీవల పక్షవాతం రావడంతో ఇంటికే పరిమితం కావడంతో కుటుంబ జీవనం కష్టంగా మారింది. దీంతో సంయుక్త సేవాసంస్థ ద్వారా సంస్థ సభ్యుల సహకారంతో గురువారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి చేతులమీదుగా తోపుడు బండిని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి, సంయుక్త సేవాసంస్థ సభ్యులకు సుబ్రమణ్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి4కో ఆర్డినేటర్ యంగ్ ప్రొఫిషనల్ గుండెమడుగుల సత్యానందం, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర, టిడిపి నాయకులు, శానం హరి తదితరులు పాల్గొన్నారు.

## 14 లోగా సర్ పత్రాలను సమర్పించాలి

**కోట,జులై 9 ప్రభాతవార్త :** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోట మండల తహిసీల్దార్ కె.జయజయరావు బిఎల్ఓలను ఆదేశించారు. ఆయన గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో సర్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండల లో డిజిటలైజేషన్ పురోగతి 31,236 (73శాతం)పూరైందని చెప్పారు.జులై 21న జరగనున్న ముసాయిదా ప్రచురణను దృష్టిలో ఉంచుకుని యుద్దప్రాతిదికన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్క ఫారంకూడా పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు.ఈ నెల 11,12 తేదీల్లో కూడా అన్ని గ్రామ సచివాలయాల్లో సిబ్బంది ఉంటారని చెప్పారు. వారి వద్దకు వేళ్లి ఫారాలను ఇవ్వచ్చని చెప్పారు.

## ఎస్ఐఆర్‌పై అలసత్వం తగదు




**కోవూరు, జులై 9 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్‌పై సంబంధిత బూత్ లెవల్ అధికారులు అలసత్వం వద్దని డీఎల్‌డీవో స్వరూప్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీలో గురువారం ఆయన బీఎల్‌వోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఐదు రోజులు మాత్రమే వ్యవధి ఉందని, ఈ లోగా ప్రతి బీఎల్‌వో వారికి కేటాయించిన పూర్తి బాధ్యతలను నూరుశాతం పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. దీనికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే సూపర్‌వైజర్లు కానీ, తహసీల్దార్ కార్యాలయంలో గానీ సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, పంచాయతీ కార్యదర్శి సలీమ్, తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో నిర్లక్ష్యం తగదు

**– కోడిగుడ్లపై ఎమ్మెల్యే ఆగ్రహం**



**కోవూరు, జులై 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో సంబంధిత ఏజెన్సీలు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా నిర్దేశించిన మెనూను నాణ్యతా ప్రమాణా లతో అందజేయాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కోడిగుడ్లను పరిశీలించి దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులతోనూ, ఏజెన్సీతోనూ మాట్లాడారు. ఈ విధమైన నాణ్యత లేని గుడ్లను పంపిణీ చేయడం మంచిది కాదని, వెంటనే ఆ ఏజెన్సీతో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన బలవర్థకమైన పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, సనత్‌రెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, జులై 9 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ మంత్ వన్ విలేజ్ నాలుగు గ్రామ సభలను కోవూరు మండలం పడుగుపాడు పంచా యతీలో నిర్వహించడం జరుగుతుందని, దీనిని ఆ గ్రామ రైతులు పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకో వాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే లిఖిత పూర్వకంగా అర్జీ రూపంలో ఇస్తే వాటిని పరిశీలించి సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గురువారం నిర్వహించిన గ్రామ సభలో 6 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు.

## పరిశుభ్ర వాతావరణంలో భోజనం అందించాలి



**కోవూరు, జులై 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు అందించేలా సంబంధిత ఏజెన్సీలు దృష్టి పెట్టాలని ఎంఈవో–2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏజెన్సీ ప్రభుత్వం నిర్దేశించిన మెనూతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనంలో ఎటువంటి రాజీ లేదని ఈ సందర్భంగా సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని తిని ఏజెన్సీకి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, జులై 9 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి వీపీఆర్ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి గురువారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.

## నేడు ఆర్టీసీలో ఉచిత వైద్యశిబిరం



**నెల్లూరు,జులై 9 ప్రభాతవార్త విద్య :** నేడు నగరంలోని స్థానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండులో తమ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సంస్థలోని ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించటం జరుగుతుందని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ షేక్.షమీమ్ గురువారం తెలిపారు. జయభారత్, ఎల్సీ ప్రసాద్ ఐ, నారాయణ వైద్య శాలలకు చెందిన న్యూరాలజీ, ఐ, డెంటల్, జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనకాలజీ తదితర విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొననున్నారని, అలాగే ఈసిజీ, బిఆర్ఎస్, బిపి, సుగర్, హెచ్‌బి వంటి పరీక్షలకు ఉచితంగా చేయటం జరుగుతుందన్నారు. నేటి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం నిర్వహిస్తామని, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమే కోరారు.

## పేదూరులో అభివృద్ధికి మరో అడుగు

**– మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**తోటపల్లి గూడూరు, జులై 9, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలం పేదూరు పంచాయతీలో బుధవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈఐఎల్ సంస్థ సామాజిక బాధ్యత నిధుల సహకారంతో రూ.7.75 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేశారు. అనంతరం పంచాయతీలోని రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. పేదూరు పంచాయతీలో మొత్తం 836 మంది రైతులు ఉండగా ఇప్పటికే 801 మందికి కొత్త పాసుపుస్తకాలు అందజేశామని, మిగిలిన 35 మందికి కూడా త్వరలోనే పంపిణీ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రీసర్వేలో చోటుచేసుకున్న భూ రికార్డుల లోపాలను సరిదిద్ది రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదూరు పంచాయతీ అభివృద్ధికి ఇప్పటికే రూ.1.19 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అదనంగా రూ.2 కోట్ల వ్యయంతో పేదూరు–చింతోపు లింకు రహదారి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, ముఖ్యంగా సాగునీటి రంగంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ అవినీతికి అడ్డుకట్ట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భోమ్మి సురేంద్ర, కెనాల్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ షేక్ అల్తాఫ్, కోడూరు శ్రీనివాసులు రెడ్డి, ఈదూరు బాబు నాయుడు, ముత్యాల శ్రీనివాసులు, డాడీ, మన్యం జితేంద్ర గౌడ్, సోమిరెడ్డి రేవంత్ రెడ్డి, పేదూరు గ్రామ ఉపాధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, చావా కోటయ్య నాయుడు, చింతా సీతారామయ్య, గంగపట్నం సుధీర్ బాబు, వీరబోయిన గంగాధర్, అనిల్ చౌదరి, ఈదూరు రమేష్ రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ బ్యాంకు) చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఇటీవల సురేష్ రెడ్డి తల్లి శివైక్యం అయిన నేపథ్యంలో కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, వారికి ధైర్యం చెప్పారు.

## సర్ ప్రక్రియ చూస్తుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోంది

మొదటి తరువాయి

మంత్రి నారాయణ చేష్టలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు ఈ నాలుగు రోజుల్లో తమ ఓటు హక్కు ఉందో లేదో సరిచూసుకొని, తమ ఓటును రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. బీఎల్ఓ దగ్గర ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకుని, వాటిని నింపి, బిఎల్ వో లకు అందించి, ఓటు డిజిటలైజేషన్ అయిందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. అధికారుల తీరుతో ప్రస్తుతం ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, అధికార పార్టీ నేతలకు కొమ్ముకాయకుండా పారదర్శకంగా వ్యవహరించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండేలా చూడాలిని కోరారు. ఎన్నికల కమీషన్ సర్ ప్రక్రియ ప్రారంభించిన నేపథ్యంలో అధికారులు బూత్ లెవెల్ ఆఫీసర్లను నియమించారన్నారు. వివిధ పార్టీలకు సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్లను కూడా ఈ ప్రక్రియలో నియమించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖిసర్‌ఖి ప్రక్రియ సజావుగా, సాఫీగా సాగడం లేదన్నారు. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో సర్ ప్రక్రియకు సంబంధించి అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యలపై చర్చించేందుకు జిల్లా కలెక్టర్‌ని కలవడానికి మూడు సార్లు ప్రయత్నించినా కలెక్టర్ అందుబాటులో లేరని, కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో, డిఆర్ఓని కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి (సీఈవో)కి అనేక సందర్భాల్లో వినతిపత్రాలు ఇచ్చామని, ఫిర్యాదులు కూడా చేశామన్నారు. తాము ఈ విషయంపై ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారుల నుండి ఏమాత్రం చలనం కనిపించడం లేదన్నారు. తాను శాసన మండలి సభ్యులు, నెల్లూరు నగర నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి అన్ని ఆధారాలు జిల్లా కలెక్టర్‌కి సమర్పించామన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న నారాయణ ఏకంగా బీఎల్ఓలతో ఒక సమావేశం ఏర్పాటు చేశారన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ విధుల్లో మంత్రి నారాయణ నేరుగా జోక్యం చేసుకున్నారని గుర్తు చేశారు. దీనికి సంబంధించిన అన్ని ఆధారాలను తాము ఆరోజే అధికారులకు చూపించామన్నారు. ఆ అంశంపై సమాధానం చెప్పకుండా మంత్రి నారాయణ ఐకాన్ బిల్డింగ్‌లు, ఇసుక దోపిడీ అంటూ ఏవేవో మాట్లాడుత న్నారన్నారు. తాము నారాయణని అడిగేది, మీరు ఏ హోదాలో వెళ్లి ప్రలోభాలకు గురిచేయడానికి బి ఎల్ ఓ ల సమావేశం ఏర్పాటు చేశావు అని ? అటువంటి సమావేశం ఏర్పాటు చేసే హక్కు, అవకాశం మంత్రికి ఉందా? అని ప్రశ్నించారు. మంత్రి నారాయణ మీద ఎన్నికల కమీషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మంత్రి నారాయణ ను వెంటనే బర్తరఫ్ చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. కానీ ఎన్నికల కమీషన్ గానీ, జిల్లా ఎన్నికల అధికారిగానీ కనీసం అక్కడ ఉన్న రిటర్నింగ్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ మీద కూడా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి నేతృత్వంలో కలెక్టరేట్‌కి వెళ్లి డిజిటలైజేషన్ ప్రక్రియలో జాప్యం జరుగుతున్న విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లామ న్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రతినిధులు, సీఈఓని కలిసి డిజిటలైజేషన్‌కు కొంత సమయం ఇప్పించాలని కోరారు. కానీ, జిల్లా ఎన్నికల అధికారిగా ఉన్న కలెక్టర్ మాత్రం మీకు ఉండేదే ఐదు రోజుల గడువు లోగా ఎన్యుమరేషన్ ఫారాలు నింపి బి ఎల్ వో లకు అందజేయండి, లేకపోతే మీకు ఓటు రాదని తేల్చి చెప్పారన్నారు. నెల్లూరు నగరంలో బూత్ లెవెల్ ఆఫీసర్ల నియామకాలు, విధులకు సంబంధిం చి అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. బిఎల్ ఓ లు నేరుగా తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వానికి సంబంధించిన బీఎల్ఏ లకే ఎన్యుమరేషన్ ఫారాలను అప్పజెప్పారన్నారు. వారు కేవలం తమ పార్టీకి,తమ కూటమికి సంబంధించిన సానుభూతిపరుల వివరాలను మాత్రమే ఫారాలలో నింపి, డిజిటలె జేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల వారి వివరాలను పట్టించు కోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వాలని కోరగా, మున్సిపల్ కమిషనర్ రోజుకు 50 ఫారాల చొప్పున తీసుకెళ్లవచ్చని, ఇది ఎన్నికల కమిష న్ నియమ నిబంధనలలో భాగమని చెప్పారన్నారు. 90 నుండి 95 శాతం ఫారాలను ఇచ్చేసామని అధికారు లు స్పష్టంగా ప్రకటిస్తున్నారని తెలిపారు. కానీ ఇది ఆన్‌లైన్ అయ్యే అవకాశం లేదు కాబట్టి, ఎవరికి ఇచ్చారనే దానికి ఎలాంటి ఆధారాలు లేవు అని అన్నారు. అధికారులు ఇచ్చినట్టు చెబుతున్న ఆ జాబితాపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సంతకాలు పెట్టలేదని, అలాగే వారి సమక్షంలో ఎలాంటి ఫారాలు ఇవ్వలేద న్నారు. డిజిటలైజేషన్ చేసేటపుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటర్ల పేర్లను తొలగించడానికి ముందస్తు ప్రణాళికతో అంతా రంగం సిద్ధం చేసుకున్నారనే ఆలోచన వ్యక్తమవుతోందన్నారు. ఈ ప్రక్రియ కేవలం జిల్లా లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందని, చంద్రబాబు రాబోయే ఎన్నికల్లో మేము గెలవము, నేను నా ఓటమిని ఒప్పుకుంటున్నాను అని సర్ ప్రక్రియలో నేను జోక్యం చేసుకొని మాకు అనుకూలమైన ఓట్లు ఉంచుకొని ప్రతిపక్షాల ఓట్లు తొలగిస్తామనే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో హిట్లర్‌లాగా చంద్ర బాబు వ్యవహరిస్తూ, ఎంతోమంది నియంతలు ఎన్నికలు జరపకుండా తామే గెలిచినట్టు ప్రకటించుకునే వారని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. మంత్రిగా ఉన్న నారాయణ ఎక్కడ చూసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై, జగన్ మోహన్ రెడ్డిపై అనవసరంగా మాట్లాడుతున్నారని, సిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా, బ్యాన్ ఉన్న ఇసుక రీచ్‌లలో టిప్పర్లతో ఇసుక తరలిస్తున్నా చోద్యం చూస్తున్నారన్నారు. రాజ్యాంగానికి సంబంధించిన ఎన్నికల ప్రక్రియ అపహాస్యం కాకుండా, దానిని మీరంతా కాపాడాలని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. సర్ ప్రక్రియకి సంబం ధించిన పూర్తి ఆధారాలు చంద్రశేఖర్ రెడ్డి వద్ద ఉన్నాయని, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి విచ ారణ చేయాలని కోరుతామన్నారు. జిల్లా ఎన్నికల అధికారిని తాము కోరేది ఒక్కటే, ఎవరికైతే నేడు డిజిట లైజేషన్ ప్రక్రియ పూర్తి కాలేదో, ఆ జాబితాను మాకు అందించండని కోరారు. డిజిటలైజేషన్ చేయనటువంటి జాబితా తమకు ఇస్తే, తాము సంబంధిత వ్యక్తుల దగ్గరకు వెళ్లి ఆ ప్రక్రియను, ఎన్యుమరేషన్ ఫారమ్స్‌ను పూర్తి చేయించి, డిజిటలైజేషన్ కూడా చేయిస్తామన్నారు. ఇంకా నాలుగు రోజుల సమయం ఉందని చెప్పారు. అందువల్ల దీనిని మా డిమాండ్ అనుకున్నా, లేదా రిక్వెస్ట్ అనుకున్నా మాకు ఇబ్బంది లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిందే అని తెలిపారు. అర్హత కలిగిన వారికి ఓటు హక్కు కల్పించక పోయిన, దొంగ ఓట్లు చేర్పించినా ,భవిష్యత్తులో ఈ వ్యవహారానికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. అధికారులు ఉన్న ఓట్లు తీసేసి, మళ్లీ ఓటు అవసరమైతే చేర్చుకోమని చెప్పడం చూస్తే కొండ నాలుకకు మందేస్తే, ఉన్న నాలుక ఊడిపోయిన చందంగా ఉందన్నారు. ఉన్న ఓటును తొలగించి, మళ్లీ ఓటు చేర్చుకోమని చెప్పడంలో అర్థం లేదన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, ప్రజల ప్రాథమిక హక్కైన ఓటు హక్కును వినియోగించుకోకుండా నియంతృత్వ పోకడలకు వెళ్తున్నారని తెలిపారు. ఇటువంటి తప్పులకు జిల్లా అధికార యంత్రాంగం కొమ్ము కాస్తుండటం అత్యంత దౌర్భాగ్యకరమని, అధికారుల దగ్గరికి వెళ్లినప్పుడల్లా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్టుగా ఉండే తప్ప, వారి దగ్గర ఒకటే స్టాండర్డ్ రికార్డెడ్ మెసేజ్ ఉందన్నారు. అదేమిటంటే పరిశీలిస్తాం ,చర్యలు తీసుకుంటాం, తాము ఫోన్ చేసినా, వెళ్లినా, కలిసినా ఇదే సమాధానం వస్తుం దన్నారు. అందుకే మీడియా ముందు జరుగుతున్న పరిణామాల గురించి వివరిస్తే జనాలకైనా తెలుస్తుందని మీడియా సమా వేశం నిర్వహించామన్నారు. సర్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటికైనా మీరు కళ్ళు తెరిచి, ఓట్ల ప్రక్రియను పొడిగించండి అని చెప్పి తాము కోరామని, మరలా జిల్లా ఎన్నికల అధికారులను కోరుతున్నా మన్నారు .నాలుగు రోజుల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందని, మీరు కూడా జిల్లాలో జరిగిన లోపాలను సరిది ద్ది, వాటికి సంబంధించిన ఒక జాబితాను అందించాలని కోరారు. కొన్ని గ్రామాల్లో వీఆర్ఏలను బీఎల్ఓ లుగా వేశారు. వీఆర్ఏలు అదే గ్రామానికి చెందిన వారు కావడం వల్ల బిఎల్ఏల కన్నా వారి రాజకీయాలు ఎక్కువై పోయా యన్నారు. బీఎల్ఓల కన్నా, వీఆర్ఏ, నేను ఓటు ఇవ్వను, మీరు ఏమీ చేసుకుంటారో చేసుకోండి అంటున్నారన్నారు. ఒక వీఆర్ఏ స్థాయి అధికారి గ్రామంలో నేను మీకు ఓటు ఇవ్వను అంటే, ఎంఆర్ఓ ఫోన్ చేసి ఓటు ఇమ్మని బ్రతిమలాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అటువంటి వీఆర్ఏని మార్చి, వేరే బూత్ లెవెల్ అధికారిని వేయాలంటే సీఈఓ పర్మిషన్ కావాలంటూ మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ప్రజలే తమ ఓటు హక్కును రక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓట్లను తొలగిస్తే, కలెక్టరేట్ ను ముట్టడిస్తామని, హెచ్చరించారు.

## బెల్టుషాపులను తొలగించాలి



**కావలి, జులై 9 ప్రభాతవార్త :** బెల్టుషాపులను వెంటనే తొలగించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యఓఉలు ఎస్.మల్లి పేర్కొన్నారు. గురువారం స్తానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద బెల్టుషాపులు తొలగించాలని ధర్నా చేపట్టి ఆర్డీఓ ఎలిషాబాబుకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసంఘ జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ మన జిల్లాలో ఎక్సైజ్ పోలీసుల నిర్లక్ష్యంవల్ల రాజకీయ నాయకులు ఒత్తిడి వల్ల జిల్లాలోనేకాకుండా గ్రామంలో రెండు బెల్టుషాపులు ఉన్నాయన్నారు. ఇదివరలో రెండు, మూడు కేసులను పెట్టేవారిని ఇప్పుడు బెల్టుషాపుల జోలికి వెళ్ళడం లేదన్నారు. బెల్టుషాపుల్లో విచ్చలవిడిగా దొరుకుతుందని తెలిపారు. దీంతో గ్రామాలలో అలజడులు రేగుతున్నాయని కుటుంబాలలో కలహాలు ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. సంపాదించిన రోజు కూలి బెల్టుషాపుల వద్దే ఖర్చుపెడుతున్నారని పేర్కొన్నారు. రాజకీయ అండదండలతో బెల్టుషాపులు మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి మహిళలకు అసౌకర్యంగా కలగకుండా బెల్టుషాపులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, తిరుపతి, కుమారమ్మ, రమణయ్య, ఇర్మియా తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల పొలంబాట

**కోట,జులై 9 ప్రభాతవార్త :** ఇప్పటి వరకు పరిశోధన స్దానాల్లో పంటలపై పరిశోధనలకే పరిమితమైన శాస్త్రవేత్తలు పొలంబాట పట్టనున్నారు. పంటల సాగులో రైతులకు ప్రత్యక్షంగా మార్గనిర్దేశకత్వం చేయను న్నారు. ఎల్‌నినో ప్రభావం నేపద్యంలో క్షేత్రస్థాయిలో అన్నదాతలకు చేదోడుగా నిలవనున్నారు. పంట ఎంపిక, సేద్యంలో సలహాలు ,సూచనలు ఇస్తారు. రైతులకు చేదోడు వాదోడుగా నిలుస్తారు. కేంద్ర సహా యమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయోగాత్మకంగా ఈ ప్రణాళిక రూపొందించారు. దీనికి తగట్టుగా జిల్లా యంత్రాంగం శాస్త్రవేత్తలకు రైతు సేవా కేంద్రాల వివరాలను అందిచనుంది. ఎల్‌నినో నేపద్యంలో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల సాగు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, సేద్య విధానలపై సలహాలు, సూచనలు ఇస్తారు. అధిక దిగుబడులు సాధించేలా క్రియాశీలక పాత్ర పోషిస్తారు. సమగ్ర యాజమాన్య విధానాలు పాటించేలా చూస్తారు. శాస్త్రవేతలు వారి రెగ్యులర్ విధులు నిర్వర్తిసూనే క్షేత్ర స్దాయిలో రైతులకు మెంటార్లుగా వ్యవహరిస్తారు.

## ఊనుగుంటపాలెం రైతులు సహకరించాలి

**కోట,జులై 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఊనుగుంటపాళెం గ్రామ సమీపంలో 220 కేవి.టవర్ల మరమ్మతు పనులు జరుగుతునందన్న విద్యుత్ సరఫరా వేళ్లలో కొంత మార్పులు చేయడం జరిగిందిని కోట మండల విద్యుత్‌శాఖ ఎడి.చిన్నయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 10 నుంచి 13 తేదీ వరకు అగ్రికల్చర్ ఫీడర్ సరఫరా ఉదయం 4గంటల నుంచి 8గంటల వరకు ,సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు మార్పు చేయడం జరిగిందన్నారు. ఆసమాయాల్లోనే రైతులు వ్యవసాయా మోటార్లు వేసుకుని తమకు సహకరించాలని ఆయన కోరారు.

## అనుమానంతో భార్యపై దాడి చేసిన భర్త అరెస్టు

**సైదాపురం, జులై 9, ప్రభాతవార్త :** భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసి పరారైన భర్తను గురువారం సైదాపురం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధిలో ఊటుకూరు గ్రామ సమీపంలో ఉన్న వెంకటాద్రి అనే వ్యక్తికి చెందిన నిమ్మ తోటలో కాపలా ఉంటున్న చిల్లకూరు సురేష్ తన భార్య అయిన బండి పోలమ్మను అనుమానంతో 2026 ఏప్రిల్ 12న అనుమానంతో కత్తితో రాత్రి సమయంలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్సై దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ క్రమంలో గూడూరులోని జీఎస్ రాయల్ సెంటర్ వద్ద సురేష్‌ను గుర్తించి అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఓటరు నమోదు పక్రియలో భాగస్వాములు కండి - చెంచల బాబు యాదవ్



**ఉదయగిరి, జులై 9, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్‌లు, గ్రామ స్థాయి నాయకులు ఓటరు నమోదు పక్రియలో భాగస్వాములు కావాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చెంచురామయ్య నగర్‌లో ఉన్న ఆయన అతిథి గృహంలో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు లిస్టులో పేరు ఉన్న ప్రతి పౌరుడు తమ ఓటును విధిగా నమోదు చేసుకోవాలని ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన నైతిక హక్కు అని ఆయన అన్నారు. ఈనెల 14వ తేదీ లోపల ప్రతి ఒక్కరూ తమ బీఎల్‌ఓలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు గ్రామ స్థాయి నాయకులు ఓటర్లకు అందుబాటులో ఉండి సర్ పక్రియలో తమ వంతు సహాయం అందిస్తారని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు తప్పనిసరిగా సర్ కార్యక్రమంలో భాగస్వామిగా మారి తమ ఓటును సరి చేసుకోవాలని నమోదు చేసుకోవాలనిఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ రియాజ్, బొజ్జ నరసింహారావు, నలిపోగు రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ చేతులు మీదుగా ఉచిత కంప్యూటర్ శిక్షణ సర్టిఫికేట్లు



**గూడూరు, జులై 9, ప్రభాతవార్త :** గూడూరు పిఎస్ఎస్ఎం, స్పిరిచువల్ టాబ్లెట్స్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి అద్వర్యంలో పట్టణంలోని చాణక్య అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమ్మా ఆజీవా ప్రాజెక్ట్ రెండో వార్షికోత్సవం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంప్యూటర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్దిని విద్యార్దులకు ఆర్డీవో అరుణ కుమారి చేతుల మీదుగా సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అరుణ కుమారి మాట్లాడుతూ నేటి జీవన విధానాన్ని గుర్తుంచుకుని ఆ ప్రకారంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. శాఖాహారం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని ఆమె వివరించారు. ఇంకా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మూన్ సోషల్ సర్వీస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివకుమార్, ప్రాజెక్ట్ ఇన్‌చార్జి దేవరాజు, కోర్సు నిర్వాహకులు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ



**గూడూరు, జులై 9, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రవి హోమ్ నీడ్స్ అధినేత రవికుమార్ దాతృత్వంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలను ముఖ్య అతిధులు డాక్టర్ షరీనా, డాక్టర్ చలపతి చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. అనంతరం డాక్టర్ షరీనా, చలపతి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు క్రమం తప్పకుండా 14 సంవత్సరాల నుండి మా ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణి స్త్రీలకు భోజనాలు పంపిణీ చేస్తున్నందుకు జెవివి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈనాటి ప్రోగ్రామ్‌కి దాతగా వ్యవహరించిన రవి హోమ్ నీడ్స్ అధినేత రవికుమార్‌కి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు.అనంతరం జెవివి కార్యవర్గ సభ్యులు శ్రీనివాసాచారిని శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెంచు నారాయణ, నాగరాజు, పురుషోత్తమ రావు, జగదీష్, ప్రభాకర్, శ్రీనివాసచారి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్‌గా డాక్టర్ రావూరు అశోక్



**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త –అగ్రికల్చర్ :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా నెల్లూరుకు చెందిన డాక్టర్ రావూరు అశోక్ నియమితులయ్యారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పణతల సురేష్ ఈ మేరకు మంగళవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో అశోక్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పణతల సురేష్‌ను నూతనంగా ఎంపికైన రావూరు అశోక్ శాలువాతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో భార తీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల పట్ల విధేయుడిగా ఉంటానని తెలిపారు. తనను లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పణతల సురేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డిఎస్. పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 14వ తేదీ నుండి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం



**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** సెప్టెంబర్ 14వ తేదీ వినాయక చవితిని పురస్కరించుకొని నెల్లూరు గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభిస్తుందని ఆంధ్ర ప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు భయ్యా వాసు తెలిపారు. గురువారం నెల్లూరులోని టీవీఎస్ కళ్యాణ సదన్‌లో జరిగిన విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 14వ తేదీ వినాయక చవితిని పురస్కరించుకొని నగరంలో వాడ వాడలా తాత్కాలిక గణనాథులను ప్రతిష్టించుకుని ఐదు రోజులపాటు పూజలు చేసి సెప్టెంబర్ 18 వ తేదీ నిమజ్జనోత్సవం వేడుకగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. నెల్లూరు చెరువు గణేష్ ఘాట్‌లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చెరువులో గుర్రపు డెక్కను తొలగించి విగ్రహాల నిమజ్జనం కోసం నీటిమట్టం పెంచాలని కోరారు. విగ్రహాలు పూర్తిగా మునిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గణేష్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు పిట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సమయంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. నెల్లూరు పోలీస్ ఆఫీసు నుండి ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వరకు ఇరుకుగా ఉంటుందని, దీన్ని నాలుగు లైన్ల రహదారిగా మార్చి గణేష్ ఘాట్ వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు. విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం విజయకుమార్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు మండల కేంద్రాలలో జరిగే వినాయక చవితి ఉత్సవాల కోసం తగిన ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సురేందర్ రెడ్డి, కొండపల్లి శ్రీకాంత్, మండ్ల ఈశ్వరయ్య, టి. భాస్కర్ రెడ్డి, వి. హర్షవర్ధన్, ఏవిఆర్ మోహన్ రావు, ఇలపాక శివకుమార్, బొందల మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతను పరామర్శించిన నేతలు



**కోవూరు, జులై 9 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని తూర్పు అరుంధతివాడకు చెందిన వైసీపీ మండల యువజన విభాగం కార్యదర్శి జి. గోవర్ధన్ మాతృమూర్తి సుశీలమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు గురువారం కుటుంబ సభ్యులను జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డిలు పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సుశీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వలంటీర్ విభాగం ప్రధాన కార్యదర్శి కవరగిరి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గ్రామసభలో 12 అర్జీల స్వీకరణ



**విడవలూరు, జులై 9ప్రభాతవార్త:** మండలంలోని గ్రామ సచివాలయంలో ఒకే నెల–ఒకే గ్రామం–నాలుగు సందర్శనల్లు కార్యక్రమంలో భాగంగా రెండో విడత గ్రామసభను డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణలత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుని వినతులు స్వీకరించారు.గ్రామసభలో మొత్తం 12 అర్జీలు అందాయి. వాటిని సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ఐ అబ్దుస్ సలాం, వీఆర్వో దుర్గాప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పొట్టకొట్టే వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి

– డీపీ పోలయ్య



**సైదాపురం, జులై 9, ప్రభాతవార్త :** గ్రామీణ పేద ప్రజల పొట్టకొట్టే వికసిత్ భారత –గ్యారంటీ ఫర్ రోజ్ గర్ అజీవిక మిషన్ (విబి–జి రాంజీ చట్టాన్ని) రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి డీపీ పోలయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సైదాపురంలోని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి గ్రామీణ ప్రాంతాల్లో పేద ఉపాధిపై తీవ్ర దెబ్బకొట్టిందని విమర్శించారు. ఈ చట్టానికి గతంలో కేంద్రం 90శాతం నిధులు కేటాయించేదని కేవలం 10శాతం రాష్ట్రాలు భరించేవని అన్నారు. ఈ చట్టం రద్దు చేసి వీబీజీ రామ్ జీ చట్టం తేవడంతో కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని, దీని వలన అదనంగా రాష్ట్రాలకు 30 శాతం భారం పడుతుందని తెలిపారు. ఉపాధి హామీ బకాయిలు వేల కోట్ల రూపా యలు విడుదల చేయకుండా కేంద్రం కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. దీని వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతున్నా కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు చంగల్‌రావు, బీసీ డబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నవకోటి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి గిరిజన మహిళకు అండగా వైఎస్ఆర్‌సిపి,..

## బాధితురాలిని పరామర్శించిన కాకాణి పూజిత





**కావలి, జులై 9 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన గిరిజన మహిళకు వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేలలా అండగా ఉంటుందని వైకాపా సిపి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తెలిపారు. పట్టణంలోని 24వ వార్డు కచేరి మిట్టలో ఇటీవల దాడికి గురైన గిరిజన మహిళను కాకాని పూజిత పట్టణ వైకాపాసిపి మహిళా నాయకురాళ్ళతో వారి స్వగృహానికి వెళ్ళి గురువారం పరామర్శించారు. అనంతరం బాదితురాలిని ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆమెకు జరిగిన అన్యాయంపై ఆవేదన వ్యక్తం చేశారు. కాకాని పూజిత మాట్లాడుతూ గిరిజన మహిలపై జరిగిన దాడి అత్యంత అమా నుష మని, బాధిత కుటుంబంపై కేసు నమో దు చేయడం దుర దృష్టకరమని తెలిపారు. బాధిత మహి ళకు పూర్తి న్యాయం జరగకపోతే వైకాపా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మహిళా సంఘా లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాం జనేయులు, మహిళా నాయకురాలు సీతలక్ష్మమ్మ, పందిటి సుమలత, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరు స్టేడియంను పరిశీలించిన బొబ్బేపల్లి



**పొదలకూరు, జులై 9, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, పొదలకూరు మండల నాయకులు నారదాసు రవి పొదలకూరు మండలంలోని మినీ స్టేడియంలో పరిశీలించారు. నెల్లూరు జిల్లాలో రెండవ స్టేడియం పొదలకూరు మండలంలో ఉన్నటువంటి స్టేడియం సర్వేపల్లి నియోజకవర్గం తలమాణికం లాంటిది. పొదలకూరు మండలం అటువంటి పొదలకూరు మండలంలో గత ఐదు సంవత్సరాలు సొంత మండలం అని చెప్పుకునే కాకాణి గోవర్ధన్ రెడ్డి కనీసం స్టేడియంని అభివృద్ధి చేసిన పరిస్థితి కూడా లేదు. ఆ స్టేడియంలో ఒక భవనం ఒకటి గట్టి దానిపైన కాకాణి రమణారెడ్డి అని పేరు వేసుకోవడం చాలా విడ్డూరంగా విచిత్రంగా ఉంది. ఈ స్టేడియంకి సంబంధించినటువంటి స్థలం ప్రభుత్వానిది. మరి, ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేసేటప్పుడు ప్రజల సొమ్ముతో నిర్మాణం చేస్తారు. కాబట్టి దానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరన్న పెట్టాలి లేదంటే అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు అన్నా పెట్టాలి అంతే తప్ప ఎవరు పాటు కోళ్ల వాళ్లకు నచ్చిన పేర్లు పెట్టుకుంటే మేమైతే క్షమించమన్నారు. గతంలో కూడా ఈ స్టేడియం పేరు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టాలని మండల రెవెన్యూ అధికారులు కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో క్రీడారంగానికి అండగా ఉండి ఈ స్టేడియాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, దృష్టి కూడా తీసుకువెళ్తాం. కాకాని రమణారెడ్డి గారు స్వతంత్ర సమరయోధుడు కాదు ఆయన ఏమి స్టేడియన్‌కి ఉచితంగా స్థలం ఇవ్వలేదు మరి అటువంటిది ఆయన పేరు ఎలా పెడతారు పెట్టడానికి లేదు జరగదు జరగనివ్వమన్నారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల నాయకులు నారదాసు రవి, బండి మనోజ్, కొమ్ముల ప్రసాద్, కళ్యాణ్, కార్తీక్ గణేష్ మస్తాన్, శివరాత్రి సందీప్ సందూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ తల్లిదండ్రుల బాధ్యత

– సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుల్లిపాయల శంకరయ్య



**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త – వైద్యం :** పిల్లల సంరక్షణ తల్లిదండ్రుల బాధ్యతని సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుల్లిపాయల శంకరయ్య పేర్కొన్నారు. గురువారం అయ్యప్పగుడి సమీపంలో గల బి.సి. స్టూడెంట్సు ఫెడరేషన్ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా బాలికల విషయంలో తల్లిదండ్రులు పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు వహించాలన్నారు. బాలికలను ఇతరుల ఇండ్లకు పంపినప్పుడు గాని లేదా ఫంక్షన్లకు వెళ్ళినప్పుడు గాని లేదా స్కూలుకు వెళ్ళినప్పుడు గాని పిల్లలు ఎలా ప్రవర్తించాలి అనే విషయం తల్లిదండ్రులు చొరవ తీసుకొని నేర్పించాలన్నారు. నేటి సమాజంలో వావివరసలు లేకుండా కొంత కామాంధులు ప్రవర్తిస్తున్నారు. శరీర భాగాలు తాకుతూ అమాయక ఆడ పిల్లలను వశం చేసుకొని నాశనం చేస్తున్నారన్నారు. ఈ మధ్య జరుగుచున్న ఘోరాలు చూస్తుంటే పిల్లల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురైపోతూ వున్నారు. ఆడ పిల్లలు స్కూలులో కూడా మగపిల్లలు జాగ్రత్తగా వుండాలని, అదే విధంగా కొంతమంది టీచర్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వున్నారు. అట్లాంటి వారి ప్రవర్తనను ఇంట్లోనే తల్లిదండ్రులకు వెంటనే చెప్పాలి మరియు మగ పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచి ప్రవర్తనలో ఉండే విధంగా ప్రతిరోజు ఏదో ఒక్క సమయంలో వివరించాలన్నారు. మగ పిల్లలకు తల్లి, అక్క చెల్లి, భార్య అందరు ఆడవారే కాబట్టి తల్లిదండ్రులు ఈ విధంగా ప్రవర్తించాలి బయటి బాలికలతో స్త్రీలతో ఎలా ప్రవర్తించాలి, డ్రగ్సు గురించి డ్రగ్సు తీసుకుంటే ఎలాంటి ప్రమాదాలు అన్న విషయంపై తల్లిదండ్రులే ఆప్యాయంగా చొరవ తీసుకొని మంచిగా వివరించాలన్నారు. కొంతమంది తల్లిదండ్రులు వారి పని వత్తిడిలో పిల్లల విషయం పట్టించుకోరు. అలాంటి పిల్లలు అక్రమ మార్గాలలో మత్తుకు అలవాటుపడి నిండు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఈ మధ్య జరిగిన రాజస్థాన్ రాష్ట్రంలోని గంగానగర్ జిల్లాలో 13 సంవత్సరాల బాలికపై జరిగిన అత్యాచార ఘటన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులకు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలని తెలిపారు. నిందితులను మాత్రం బాలిక ఎలాంటి బాధ అనుభవించిందో అలా నిందితులను ప్రతిరోజు చిత్రహింసలకు గురిచేస్తూ బహిరంగంగా ఊరేగించాలి, వారికి మగతనం లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ చర్యలు తీసుకుంటే కొంతవరకు మృగాలను కంట్రోలు చేయవచ్చు అని అన్నారు.

## "వివేకానంద" జాబ్ మేళాకు విశేష స్పందన



**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త –విద్య:** గురువారం నగరం లోని స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మోగా జాబ్ మేళాలకు విద్యార్దులు, ఔత్సాహికుల నుండి విశేష స్పందన లభించింది. 12కు పైగా ఐటి, నాట్ ఐటి కి చెందిన జాతీయ , అంతర్జాతీయ కంపె నీలు పాల్గొన్న ఈ మేళాలో 370 మందికి పైగా విద్యా ర్దులు పాల్గొని వారి ప్రతిభను చూపారు. ఆయా కంపెనీల నిర్వాహకులు, హెచ్ఆర్ శాఖ అధికారులు విద్యార్దులకు వివిధ దశల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పెద్దిశెట్టి విష్ణు వర్దన్, పెద్దిశెట్టి దినేష్ వర్దన్ లు మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో ఇంత పెద్ద స్థాయిలో జాబ్ మేళా నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. సుమారు 370 మందికి పైగా విద్యార్దులు పాల్గొనగా 79మందికి మేళాలోనే ఆఫర్ లెటర్స్ రావటం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్ధిని ఉద్యోగిగా మార్చాలన్నదే తమ ధ్యేయమని, రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలతో చర్చించి వారి ద్వారా మరింత మందికి ఉపాధి కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్దులకు పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ప్రిన్సిపాల్, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న మెగా లోక్‌అదాలత్

**కావలి, జులై 9 ప్రభాతవార్త :** ఈనెల 17న శనివారం కావలి మండల లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో మెగా లోక్ అదాలత్‌ను కోర్టు భవనాల సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ ఛైర్మెన్ ఎ.గీతవాణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, కుటుంబ వివాద కేసులు, బ్యాంకు బకాయి కేసులు, సివిల్ క్రిమినల్, చెక్‌బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సాయం పొందచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షదారులు ఉపయోగించుకోవాలని కోరారు.

## వైసిపి హయాంలో ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు సమస్యలకు నిలయాలు



**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త – వైద్యం:** ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు గత వైసిపి హయాంలో సమస్యలకు నిలయాలు మారాయని, తమ కూటమి ప్రభుత్వంలో హాస్టల్స్, గురుకులాల్లో సమూల మార్పులు తెచ్చామని, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన పౌష్టికాహారం అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ల సంకల్పం అని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో దాదాపు రూ.500 కోట్లతో హాస్టల్స్‌కు మరమ్మతులు చేసి,అదనపు మరుగు దొడ్లు నిర్మించిన రాష్ట్రంలో ఆర్ధిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ హాస్టల్స్ లో,గురుకులాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి మెస్ చార్జీలను 10 శాతం పెంచారని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వున్నామన్నారు. 2014–19 మధ్య నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలు చదివే విద్యార్థులకు దేశంలోనే మొట్ట మొదటి సారిగా చికెన్‌తో కూడిన భోజనం పెట్టడంతో పాటు హాస్టల్ విద్యార్థుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకు న్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు నరకానికి నకళ్ళుగా మారాయని, నాటి వైసీపీ ప్రభుత్వం హాస్టల్స్ భవనాలు శిధిలా వ్యవస్థకు చేరినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. హాస్టల్ భవనాలలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కొన్ని హాస్టల్స్‌లో కనీసం మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డా పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆయన వెంటనే ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు సంక్షేమం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారని, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సంక్షేమ హాస్టల్స్‌లో గురుకులాల్లో సమూల మార్పులు తీసుకొచ్చిందన్నారు. దాదాపు 500 కోట్ల రూపాయలు వ్యయంతో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో మరమత్తులు చేపట్టడంతో పాటు, అదనపు మరుగుదొడ్లు నిర్మించామన్నారు. రాష్ట్రంలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికి ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలులో సొంతింటి కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ల సంకల్పం అన్నారు. అందులో భాగంగానే గత రెండు సంవత్సరాలలో దాదాపు రూ.500 కోట్లు ఖర్చు చేసి హాస్టల్స్‌లో కనీస వసతులు కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా 10 శాతం మెస్ ఛార్జీలు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలులో సొంతింటి కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించడానికి అవసరమైన చర్యలను కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలు చదువుతున్న పేద విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలుకు దీటుగా నాణ్యమైన విద్యను, మెరుగైన సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ విద్యార్థులకు మెస్‌ఛార్జీలు పెంచాలని నిర్ణయం తీసుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆసుపత్రి వద్ద బాధితుల నిరసన



**కోట, జులై 9 ప్రభాతవార్త :** కోట మండలం గూడలి పంచాయతీలోని తూర్పుకండ్రిగకు చెందిన బిందు 8 నెలల గర్భవతి. ఆమెకు నొప్పులు రావడంతో బుధవారం రాత్రి విద్యానగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. దీంతో ఆసుపత్రి వారు వైద్యం చేశారు. అనంతరం ఆమె ను కోట ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సూచించారు. దీంతో ఆమె మార్గం మధ్యలో మృతిచెందింది. ఈ నేపథ్యంలో గురువారం మృతురాలి బంధువులు విద్యానగర్‌లోని ఆ ప్రైవేటు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు.తమకు న్యాయం చేయాలంటూ నిరసన చేపట్టారు.సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ కె.జయ జయరావు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఆసుపత్రి సిబ్బంది తాళాలు వేసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## విద్యుత్‌శాఖ అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

**కోట,జులై 9 ప్రభాతవార్త :** కోట మండలం ఊనుగుంటపాళెం రైతులు విద్యుత్‌శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు తొమ్మిది గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా,ఇక్కడ మాత్రం అధికారులు కనీసం నాలుగుగంటల పాటు కూడా సరఫరా చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఊనుగుంటపాళెం గ్రామ రైతులు బోర్ల కింద వరి సాగు చేస్తున్నారు.వర్షా లు కురవకపోవడంతో అతి కష్టం మీద బోర్ల ఆధారంగా పంటలను సాగు చేస్తుంటే విద్యుత్ కోతల కారణ ంగా కళ్లెదుటే పంటలను ఎండబెట్టుకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోపక్క ఎల్‌నినో ప్రభావంతో పంటల దిగబడి తగ్గిపోతుందని రైతులు లబోదిబోమంటున్నారు.ఏడీ వివరణ ఈ విష యంపై కోట మండల విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏడీ చిన్నయ్యను 'ప్రభాతవార్త' వివరణ కోరగా,ఆ ప్రాంతంలో 220 కేవీ లైన్ మరమ్మతులు జరుగుతున్నాయని, అందువలన 9 గంటల సరఫరాను రెండు షిఫ్టుల్లో ఇస్తున్నామని చెప్పారు.ఇలా రెండు మూడురోజుల తర్వాత యథావిధిగా తొమ్మిది గంటల సరఫరా చేస్తామన్నారు.

## అభివృద్ధి అంశాలపై సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో నగేష్ కుమారి



**విడవలూరు,జులై 9 ప్రభాతవార్త:** మండల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎంపీడీవో నగేష్ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రస్తుత పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో సమన్వయం చేసుకుంటూ ఓటరు వివరాల సేకరణ, ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ఐసీడీఎస్ సూపర్వైజర్లు, వెలుగు ఏపీఎంలు తమ పరిధిలోని వివోఏస్ ,అంగన్‌వాడీ సిబ్బందితో సమన్వయం చేసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు పలు స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వాటిపై స్పందించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం సమావేశం ప్రశాంతంగా ముగిసింది.తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న, ఈస్టర్న్ ఛానల్ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు తుమ్మల లక్ష్మీయ్య, ఉప ఎంపీపీ ఆవుల శ్రీనివాసులు, విడవలూరు సొసైటీ చైర్మన్ పొన్నలూరు పురంధర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి - శిశువు ప్రాణాలను కాపాడిన కిమ్స్ కడల్స్ వైద్య బృందం

– యూనిట్ హెడ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియలక్ష్మి వెల్లడి



**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు లోని కిమ్స్ కడల్స్ ఆసుపత్రిలో తమ వైద్య బృందం తల్లిశిశువు ప్రాణాలను కాపాడారని కిమ్స్ కడల్స్ యూనిట్ హెడ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియల క్ష్మి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎక్లాంప్సియా (ఫిట్స్) కారణంగా వింజమూరు నుండి అత్యవసర పరిస్థితిలో గర్భిణిని నెల్లూరుకు కిమ్స్ కడల్స్‌కు తీసుకుని వచ్చారన్నారు. తమ ఆసుపత్రికి చేరుకున్న ఆ గర్భిణీ స్త్రీకి వెంటనే అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించి, గంటల వ్యవధిలోనే సీనియర్ ప్రసూతి వైద్యుల బృందం అత్యవసర సిజేరియన్ విజయవంతంగా నిర్వహించారన్నారు. సుమారు 33 వారాలు 3 రోజుల గర్భధారణలో 1620 గ్రాముల బరువుతో ఆడ శిశువు జన్మించిందన్నారు. అకాల ప్రసవం కారణంగా శిశువుకు తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు ఉండట ంతో వెంటనే ఎన్ఐసి యులో చేర్చి అధునాతన చికిత్స ప్రారంభించామన్నారు. శిశువుకు రెండు సార్లు సర్ఫాక్టెంట్ చికిత్స అందించడంతో పాటు, అవసరమైన సమయంలో హై ఫ్రీక్వెన్సీ ఆసిలేటరీ వెంటిలేటర్, మెకానికల్ వెంటిలేషన్ ఎన్ఐ పిపివి, సిపిఏపి, హెచ్ఎఫ్ఎన్‌సి వంటి ఆధునిక శ్వాస సహాయక చికిత్సలను అందించామని తెలిపారు. ఈచికిత్సకు శిశువు మంచి స్పందన చూపి క్రమంగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యిందన్నారు. చికిత్స సమయంలో మెదడులో రక్తస్రావం, ఇతర తీవ్రమైన న్యూరోలాజికల్ సమస్యలు లేదా ముఖ్యమైన ఇతర సంక్లిష్టతలు ఏవీ కనిపించలేదన్నారు.డెలివరీ అనంతరం తల్లి 72 గంటల తర్వాత డిశ్చార్జ్ అయ్యారన్నారు. అయితే ఇంటికి వెళ్లిన తర్వాత మళ్లీ 4–5 సార్లు ఫిట్స్ రావడంతో, తిరిగి కిమ్స్ కడల్స్ లో చేర్పించి సీనియర్ వైద్య బృందం చికిత్స అందించిందన్నారు. ప్రస్తుతం తల్లి పూర్తిగా కోలుకుని, సుమారు మూడు వారాల చికిత్స అనంతరం తల్లి,శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఇంటికి వెళ్లారని తెలిపారు. ఈ సందర్భంగా కిమ్స్ కడల్స్ వైద్యులు డాక్టర్ వెంకట నవీన్ కుమార్ నియోనటాలజిస్ట్, డాక్టర్ భార్గవ్ నియోనటాలజిస్ట్, డాక్టర్. ఆర్ మురార్జీ, పీడియాట్రిషన్ ఇంటెన్సివిస్ట్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్. మోహన సాయి రూప, న్యూరో ఫిజిషియన్ డాక్టర్. వి.అభినయ రెడ్డి, హెచ్ఓడి, చీఫ్ అనస్థీషియాలజిస్ట్ డాక్టర్. శేషయ్య మాట్లాడుతూ తల్లి, శిశువుకు అవసరమైన అన్ని అత్యవసర వైద్య సేవలు ఒకే ఆసుపత్రిలో అందుబాటులో ఉండటం వల్ల ఇలాంటి క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. నెల్లూరు కిమ్స్ కడల్స్‌లో ప్రత్యేకంగా 24/7 అందుబాటులో ఉండే 6 మంది శిశు వైద్యుల బృందం సీనియర్ ప్రసూతి, గైనకాలజీ నిపుణుల సేవలు అధునాతన లెవల్ 3,4, ఎన్ఐసియు అత్యాధునిక వెంటిలేటర్ సౌకర్యాలుతో పాటు ఎంఐసియు బ్యాకప్, అన్ని క్రిటికల్ కేర్ సదుపాయాలు తల్లి, శిశువుకు అవసరమైన అన్ని స్పెషాలిటీ సేవలు ఒకే చోట ఇలాంటి అత్యవసర పరిస్థితుల కోసం ఇకపై చెన్నై లేదా ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.అత్యాధునిక తల్లిశిశు వైద్య సేవలు ఇప్పుడు నెల్లూరులోనే కిమ్స్ కడిల్స్‌లో అందుబాటులో ఉన్నాయనిఅని వైద్య బృందం తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన చికిత్సలను విజయవంతం చేసి తల్లి బిడ్డలను ఆరోగ్యంగా డిశ్చార్జి చేస్తున్నందుకు తమ వైద్య బృందాన్ని, నర్సింగ్ సిబ్బందిని యాజమాన్యం ద్వారా అభినందిస్తున్నామని యూనిట్ హెడ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మి, డాక్టర్. ప్రవీణ్ కుమార్ వంచి రీజినల్ సి.ఓ.ఓ, మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.

## కోదండరాముని కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జులై 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇసుకపాళెం పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ కోదండరామస్వామి వారి తిరునాల మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఉత్సవాల చివరి రోజున నిర్వహించిన స్వామి వారి కళ్యాణోత్సవంలో కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. మూడు రోజుపాటు జరిగిన ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వామి వారికి హనుమంతసేవ, రెండోరోజు గరుడసేవ కార్యక్రమాలు నిర్వహించారు. మూడోరోజు ముగింపు వేడుకల్లో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు గ్రామస్తులందరు ఎంతో ఐక్యమత్యంతో భక్తి భావంతో ఉత్సవాలు అద్భుత చేశారని వారిని నిర్వాహకులను అభినందించారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, బత్తల హరికృష్ణా, కావలి వెంకటేశ్వర్లు పలువురు డిపినాయకులు ,కార్యకర్తలు పాల్గోన్నారు.






## మంత్రి ఆనం చొరువతో కోదండ రామాలయానికి శంకుస్థాపన



**చేజర్ల, జులై 9, ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి చొరువతో చేజర్ల మండలంలోని గొల్లపల్లి తూర్పు ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న కోదండ రామస్వామి ఆలయ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల చిరకాల కోరిక మేరకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆలయ నిర్మాణాన్నిమంజూరు చేయగా, ఇటీవల గ్రామపెద్దల సమక్షంలో ఆలయ నిర్మాణానికి సంబంధించిన స్థల హద్దులను నిర్ణయించారు. అనంతరం గురువారం ఉదయం వేద మంత్రోచ్ఛరణల నడుమ గ్రామ పెద్దలు రావి రమేష్ నాయుడు, వారి సతీమణి రజిని దంపతులు చేతుల మీదుగా ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండ రామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాయ, కర్పూరం సమర్పించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తై నిత్య పూజలు ప్రారంభం కావాలని శ్రీ సీతారాములను భక్తిశ్రద్దలతో ప్రార్థించారు. గ్రామస్తులు మాట్లాడుతూ తమ కాలనీలో దేవాలయం నిర్మాణానికి మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ప్రత్యేక చొరువ చూపి మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణం పూర్తయితే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉడత హజరత్తయ్య, కాలనీ వాసులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొని ఆలయం నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.










## వీబీజీ రామ్‌జీ పనులపై ఏఐ నిఘా

### - బోగస్ హాజరు, రికార్డుల్లో అక్రమాలకు కళ్లెం



**కోట, జూలై 9 ప్రభాతవార్త** శ్రామికులకు చేతినిండా పని, గ్రామాల సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజ్‌వీకా మిషన్ (వీబీజీ రామ్‌జీ) ఈ నెల 2వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. వీబీజీ రామ్‌జీ పనులపై కేంద్రప్రభుత్వం ఏఐ నిఘా పెట్టింది. గతంలో చోటుచేసుకున్న అక్రమాలు కొనసాగకుండా అడ్డుకట్ట వేసేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది. శ్రామికుల హాజరు, పనుల నమోదుకు సంబంధించి రిపోర్టుల్లో అక్రమాలకు కళ్లెం వేసే విధానం అమల్లోకి తెచ్చింది.

**హాజరు నమోదులో మస్కా కుదరదు** ఉపాధి కూలీలకు ముఖ ఆధారిత హాజరు నమోదు విధానం అమల్లోకి తీసుకొచ్చినా దాన్ని కూడా చాలామంది మస్కా కొడుతున్నారు. పనికి హాజరైన సమయంలో ఇంటికి వెళ్లే సమయంలో హాజరు నమోదు చేయాల్సి ఉండగా, ఆ రెండు సమయాల్లోనే ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. పనికి హాజరు కాని వారు కూడా హాజరు సమయంలో వచ్చి వివరాలు నమోదు చేయించుకుని వేతనాలు పొందుతున్నారు. ఇలా మేట్లు, కూలీలు కలిసి చేసే తప్పులను అధికారులు గుర్తించారు. ఫొటోలు దిగి వెళ్లిపోవడం, అసలు పనిచేయకపోవడం వంటి మోసాలు మొన్నటి వరకు ఉండేవి. ప్రస్తుతం అమల్లోకి వచ్చిన ఏఐ వ్యవస్థతో ఉదయం, మధ్యాహ్నం తీసిన ఫొటోలను క్లౌడ్ సర్వర్‌లోనే ఏఐ సాఫ్ట్‌వేర్ సెకనులో పోల్చి చూస్తుంది. ఉదయం ఉన్న మట్టి కుప్ప లేదా, కాలువ మధ్యాహ్నం ఫొటోలు ఎలాంటి మార్పులు లేకుండా ఉంటే పనిలో పురోగతి లేనట్లు చెప్తుంది. అక్కడ పని జరగలేదని గుర్తించి ఆ రోజు మస్టర్‌ను ఆటోమేటిక్‌గా నిలుపుదల చేస్తుంది. దీంతో బోగస్ హాజరుకు అవకాశం ఉండదు.

**తప్పులు బిల్లులు రాస్తే చర్యలు** డిజిటల్ ఏఐ కొలతలకు భిన్నంగా ఎంబుక్ రాసే అధికారులపై నేరుగా విచారణ జరిపేలా నిబంధనలకు రూపకల్పన చేశారు. సిబ్బంది కార్యాలయాల్లో కూర్చొని తప్పుడు బిల్లులు రాస్తే శాటిలైట్, డ్రోన్ డేటాలోనే వాస్తవ కొలతలతో సరితూగదు. తేడా వస్తే ఉద్యోగుల ఐడీలు నిలిచిపోవడమే కాకుండా రికవరీ కేసులు నమోదు చేస్తారు. కూలీలు పనికి రాకపోయినా వారి పాత ఫొటోలను వేరే మొబైల్‌లో స్క్రీన్‌పై చూపిస్తూ రీ ఫొటోలు తీసి మోసం చేసే ఫీల్డ్ ట్రిక్స్‌ను ఏఐ పట్టుకుంటుంది. ఇస్రో భవన్ పోర్టల్ శాటిలైట్ చిత్రాలతో పాటు ప్రతి జిల్లా అంబుడ్స్‌మన్‌కు డ్రోన్ నిఘా వ్యవస్థ కేటాయించారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఉపాధి అక్రమాలకు పూర్తిస్థాయిలో కళ్లెం వేయనున్నట్లు డ్వామా అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఉద్యోగ సంఘాల నేతలు



**కోవూరు, జూలై 9 ప్రభాతవార్త :** వీపీఆర్ కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి నెల్లూరు జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సురేంద్రరెడ్డి నాయకత్వంలో సంఘాల నాయకులు దీర్ఘకాలంలో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలకు సంబంధించి వినతిపత్రాన్ని అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ, సరెండర్ లీవ్ చెల్లింపు, నాలుగు కరువు భత్యాల విడుదల, సీపీఎస్ రద్దు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయింపు వంటి వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిచాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మురళీమోహన్‌రెడ్డి, కిరణ్‌కుమార్, పెంచలయ్య, దశరథరామయ్య, జి. రామకృష్ణ, ఆంజనేయ వర్మ, తదితరులు ఉన్నారు.




## మంత్రి ఆనం జన్మదినోత్సవానికి చేజర్లలో ఘనంగా ఏర్పాట్లు

### - గ్రామాల అభివృద్ధికి భారీ నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నాయకులు



**చేజర్ల, జులై 9, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 75వ జన్మదినాన్ని పురష్కరించుకుని చేజర్ల మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహిం చనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో గత రెండేళ్లలో మండలంలోని పలు గ్రామాలకు కోట్లాది రూపాయల అబివృద్ధి నిధులు మంజూరు కావడంతో గ్రామాలు అభి వృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని వారు పేర్కొ న్నారు. తూర్పు కంభంపాడు గ్రామంలో మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, మాజీ సర్పంచ్ కొమ్మి రమేష్ నాయుడుల ఆధ్వర్యంలో గ్రామానికి సుమారు రూ. 4కోట్లకు పైగా నిధులు మంజూరై సీసీ రోడ్లు, దేవాలయాల అభివృద్ధి తదితర పనులు చేపట్టారు. పుల్లనీళ్లపల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు కొమ్మి సిద్దుల నాయుడు ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి సీసీ రోడ్లు, దేవాలయాల అభివృద్ది పనుల కోసం నిధులు మంజూరైన విషయాన్ని గ్రామస్తులు గుర్తు చేశారు. పెరుమాళ్లపాడు గ్రామంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తలపన్నేని జయంతులు నాయుడు ఆధ్వర్యంలో గ్రామానికి రూ.3 కోట్లకు పైగా నిధులు మంజూరై సీసీ రోడ్లు, దేవాలయాల అభివృద్ధి, ఇతర మౌలిక వసతుల కల్పనకు పనులు చేపట్టారు. చేజర్ల గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్, సొసైటీ అధ్యక్షుడు బూదళ్ల వీర రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ రావి పెంచల్‌రెడ్డి, రావి లక్ష్మీనర్సా రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామానికి రూ.5కోట్లకు పైగా నిధులు మంజూరై సీసీ రోడ్లు, దేవాలయాల అభివృద్ధి , గ్రామ చెరువు అభివృద్ధి వంటి పలు పనులు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కొలపనాయుడుపల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు అచ్చాల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, దేవాలయాల అభివృద్ధితో పాటు పలు మౌలికవసతుల పనులకు నిధులు మంజూరయ్యాయి. గొల్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉడత హజరత్తయ్య ఆధ్వర్యంలో సీసీ రోడ్లు దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు. అలాగే మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా గత రెండేళ్ల కాలంలో మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ప్రత్యేక చొరువతో కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులు మంజూరై వివిధ పనులు పూర్తయ్యాయని నాయకులు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి ఆనం రామానారాయణరెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకుని శుక్రవారం కేక్ కటింగ్, అన్నదానం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజే యనున్నట్లు ఆయా గ్రామాల టీడీపీ నాయకులు వెల్లడించారు. అంతే కాకుండా చేజర్ల బస్టాండ్ సెంటర్లో భారీ కేక్ కటింగ్ ఉంటుందని మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డిని సత్కరించిన ఆటో యూనియన్ నేతలు



**నెల్లూరు,జులై 9 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, తూర్పురాలయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గురువారం నగరంలోని స్థానిక వైకాపా నగర కార్యాలయంలో మైనారిటీ నాయకులు, ఆత్మకూరుబస్టాండు ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు షేక్ .సిద్దిక్ ఆధ్వర్యంలో నేతలు మర్యాద పూర్వకంగా కలసుకున్నారు. ఈ సందర్భంగా నేతలు ఎమ్మెల్సీని శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో మళ్లీ వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటే ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. తమ పార్టీ ఎప్పుడు కార్మిక పక్షపాతిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు , తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి నిధులతో శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి నిర్మాణానికి ఎమ్మెల్యేచే భూమి పూజ



**చిల్లకూరు, జూలై 9, ప్రభాతవార్త** మండలంలోని బూదనం గ్రామంలోని అరుంధతివాడలో 40 లక్షల రూపాయల టీటీడీ నిధులతో నిర్మించనున్న శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన నిర్మాణానికి గురువారం నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతులమీదుగా భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఇప్పటివరకు గూడూరు నియోజకవర్గంలో 20 దేవాలయాల నిర్మాణాలకు 6 కోట్ల రూపాయలు విడుదల చేశారని, గత ప్రభుత్వం ఐదేళ్లలో దేవాలయాల నిర్మాణానికి ఒక్క రూపాయి నిధులు కూడా వెచ్చిం చలేదని అన్నారు. బూదనం గ్రామంలో గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదేళ్లలో జరి గిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్న ప్రముఖ ఆడిటర్ రామచంద్ర రావును ఎమ్మెల్యే అభినందించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాల్సిన అవసరం నాయకులు పై ఉందని గుర్తు చేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సూరనేని రామచంద్ర రావు, తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి, ఎంపీడీవో గోపి చిట్టేడు శ్రీనివాసులు(కీరవాణి). చాకర యశ్వంత్, ఒడూరు సత్యనారాయణ రెడ్డిచెంచు కృష్ణయ్య సూరనేని సుమిత్ర దేవి మేకల కుమారు త్రివిక్రమ్, భూపతి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కలిసిన వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ



**బుచ్చి జులై 9 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, నూతనంగా బాద్యతలు స్వీకరించిన సిఇఒ తుమ్మల నరసయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో ఉన్న సిఇఒ మన్నారపు శ్రీనివాసులు పదవికాలం పూర్తి కావడంతో నూతన సిఇఒగా తుమ్మల నరసయ్య బాద్యతలు స్వీకరించారు. మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేనికలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సిఇఒ మన్నారపు శ్రీనివాసులు కూడా ఉన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన మున్సిపల్ కమిషనర్ అబ్దుల్‌రషీద్



**కావలి, జులై 9 ప్రభాతవార్త :** కావలి మున్సిపల్ కమి షనర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రషీద్ గురువారం స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని తన కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిసి పూలబొకేను అంద జేశారు. ఈసం దర్బంగా పలు విషయాలపై మాటామంతి చర్చించుకోవడం జరిగింది.